జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 01-04-2025 | పేజీలు: 6



## మంత్రి పర్యటనకు అధికారులు సకాలంలో హాజరువాలి

-కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాచలం, మార్చి 31(ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, చేనేత జౌళీశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం భద్రాచలంలో పర్యటిస్తున్నట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు సుభాష్ నగర్ కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మాణం చేపట్టే కరకట్ట పనులను మంత్రి పరిశీలిస్తారని, 10.30 గంటలకు మిథిలా స్టేడియంలో శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణం, పట్టాభిషేకం ఏర్పాట్లను పరిశీలించి అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా శాఖల అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలోని అన్నిశాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ కోరారు.



## ఏన్కూర్ లింక్ కెనాల్ నిర్మాణంతో

# తొలగిన నీటి కష్టాలు

- గోదావరి జలాలతో తాగు, సాగు నీటికి శాశ్వత పరిష్కారం
- రాజీవ్ సాగర్ లింక్ కెనాల్లో గోదావరి జలాల పరవళ్ళు
- తాగు నీటి అవసరాలకు గోదావరి నీళ్లు వెన్నుదన్ను
- 'మిషన్ భగీరథ' ద్వారా 200 గ్రామాలకు తాగునీరు
- వైరా రిజర్వాయర్లలో మత్స్య సంపద పెంపకానికి అవకాశం
- ఏడాదిలోనే లింక్ కెనాల్‌ను పూర్తి చేసిన ఇరిగేషన్ అధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న వైరా, లంక సాగర్ ఆయకట్టు రైతాంగం

వివరాలు 2





గలగల పారుతున్న గోదావరి జలాలు.. నాగార్జున సాగర్ బ్రాంచ్ కెనాల్లో ప్రవహిస్తున్న కృష్ణమ్మ ఒడిలో చేరేందుకు రాజీవ్ సాగర్ లింక్ కెనాల్ ద్వారా పరవళ్ళు తొక్కుతూ పరుగులు తీస్తున్నాయి. బుధవారం జూలూరుపాడు మండలం వినోభానగర్ సమీపంలోని సీతారామ ప్రాజెక్టు మెయిన్ కెనాల్ రెగ్యులేటర్ వద్ద రాజీవ్ సాగర్ ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా, సత్తుపల్లి శాసనసభ్యులు రాందాస్ నాయక్, రాగమయి గోదావరి జలాలను విడుదల చేశారు.

జూలూరుపాడు, ప్రజా జ్యోతి

## సైలో బంకర్ వల్ల జీవనం అస్తవ్యస్తం

- పెండింగ్లో ఉన్న నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలి
- వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించాలి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి గిరిజన సమస్యలపై వినతి పత్రం
- ఆదివాసి గిరిజన సేవా సమితి అధ్యక్షుడు కొమరం చిట్టిబాబు డిమాండ్

2లో





## ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మానమహోత్సవము

**పంచాయతీరాజ్ నందు 41 సంవత్సరాలుగా విధులు**

**వేల్పుల సత్యనారాయణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్**

**కొత్తగూడెం సింగరేణి, మార్చి 31, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పంచాయతీరాజ్ నందు గత 41 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఎంతో పేరు ప్రఖ్యాతి తెచ్చుకొని సోమవారం మార్చి 31న పదవి విరమణ పొందిన వేల్పుల సత్యనారాయణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా రుద్రంపూర్ ఆర్‌సిఓ క్లబ్‌లో ఘనంగా ఉద్యోగ విరమణ

మిగతా 2లో

## మెయిన్ హాస్పిటల్ లోని నూతన నర్సింగ్ కళాశాల బల్డిగ్ ను ప్రారంభించిన సింగరేణి చైర్మన్

**కొత్తగూడెం సింగరేణి, మార్చి 31, ప్రజాజ్యోతి :** సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు నూతనముగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల భవనాన్ని , సోమవారము సింగరేణి చైర్మన్ – మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్ పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. సిఎంఓ పి.సుజాత అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా చైర్మన్ –మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్, విశిష్ట అతిధులుగా డైరక్టర్(ఈ–ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టం –పా కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, గుర్తింపు సంఘం(ఏఐటీయూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి లు హాజరైనారు. ఈ సందర్భంగా సింగరేణి చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు నూతనముగా 3.46 కోట్ల వ్యయం తో అత్యదునికముగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల బిల్డింగ్ ను ప్రారంభించుకోవటం చాలా సంతోషకరం అని తెలిపారు.

# సైలో బంకర్ వల్ల జీవనం అస్తవ్యస్తం

**టేకులపల్లి,మార్చి 31, ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండలం గంగారం రెవెన్యూ గ్రామాల్లో కిష్టారం గ్రామ సమీపంలో సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన సైలో బంకర్ కారణంగా ఆదివాసి గిరిజన గ్రామమైన కిష్టారం ప్రజలు, వ్యవసాయ ఆధారితమైన ఆవులు, మేకలు సైలో బంకర్ వల్ల వాయు కలుషితమై తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఆదివాసీ గిరిజన శివ మానసత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కొమరం చిట్టిబాబు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోయగూడెం ఓసీ వల్ల నష్టపోయిన వారికీ ఉద్యోగాలు, నష్టపరిహారం అధించాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రజలకు జీవన విధానానికి వ్యవసాయ పశుసంపదకు పరిసర గ్రామాల్లో పర్యావరణం కలుషితమై పశువులు మృత్యువు వాత పడ్డుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలకు లంగ్స్ ప్రాబ్లమ్స్ ఉన్నాయని ప్రత్యేక వైద్య బృందాలు ఏర్పాటు చేసి వారి ఆరోగ్య పరిస్థితులపై వైద్య పరీక్షలు చేయాలని కోరారు. సైలో బంకర్ ఏర్పాటు చేసిన సుమారు 20 కిలోమీటర్ల వ్యవధిలో ప్రభుత్వం వెంటనే సూపర్ న్యూమర్ కమిటీలు వేసి వీరి జీవన విధానంపై అధ్యయనం చేయాలని ఆదివాసీలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆదివాసీల వద్ద నుంచి సింగరేణి సంస్థ తీసుకున్న భూములకు న్యాయపరమైన ప్యాకేజీలు ఇవ్వాలని ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ప్యాకేజీలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, చట్టపరంగా వారికి రావాల్సిన ప్యాకేజీలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి వినతిపత్రం అందజేశారు. సింగరేణి ఎఫెక్ట్ గ్రామాల్లో యువతకు అదే సంస్థలో ఉపాధి కల్పించాలని, స్థానిక యువత ఉపాధి లేక వేరే ప్రాంతాలకు వలస వెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి వెంటనే స్పందించి సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ సీఎం స్పందనకు వారు హర్షం వ్యక్తం చేశారు.

# ఏన్కూర్ లింక్ కెనాల్ నిర్మాణంతో తొలగిన నీటి కష్టాలు

గలగల పారుతున్న గోదావరి జలాలు.. నాగార్జున సాగర్ బ్రాంచ్ కెనాల్లో ప్రవహిస్తున్న కృష్ణమ్మ ఒడిలో చేరేందుకు రాజీవ్ సాగర్ లింక్ కెనాల్ ద్వారా పరవళ్ళు తొక్కుతూ పరుగులు తీస్తున్నాయి. బుధవారం జూలూరుపాడు మండలం వినోభానగర్ సమీపంలోని సీతారామ ప్రాజెక్టు మెయిన్ కెనాల్ రెగ్యులేటర్ వద్ద రాజీవ్ సాగర్ ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా, సత్తుపల్లి శాసనసభ్యులు రాందాస్ నాయక్, రాగమయి గోదావరి జలాలను విడుదల చేశారు. లింక్ కెనాల్లో పారుతున్న గోదావరి జలాలతో కృష్ణా ఆయకట్టు పరిధిలో 87వేల ఎకరాలు, వైరా రిజర్వాయర్ ద్వారా 17 వేల ఎకరాలు, పెనుబల్లి మండలం లంక సాగర్ మీడియం ప్రాజెక్టు పరిధిలో 7,200 ఎకరాల భూమికి సాగు నీరు అందుబాటులోకి వస్తున్నాయి. వైరా రిజర్వాయర్ నుంచి సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాలకు సాగు, తాగునీటి కష్టాలు తీరనున్నాయి. వైరా రిజర్వాయర్ పూర్తి స్థాయినీ టీ మట్టం 18.3 అడుగులు, ఎన్నెస్పీ నీటి లభ్యత లేనప్పుడు తాగునీటికి కటకట ఏర్పడుతుంది. వైరా రిజర్వాయర్ నుంచి మిషన్ భగీరథ ద్వారా కొణిజర్ల చింతకాని, తల్లాడ, ఏన్కూర్, జూలూరుపాడు, మధిర, ఎర్రుపాలెం, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాల్లోని 200 గ్రామాలకు తాగునీటిని సరఫరా జరుగుతుంది. బోడేపూడి సుజల స్రవంతి పథకం ఇంటె కె వెబ్ నుంచి వైరా, బోనకల్లు మండలాలకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. కృష్ణా, గోదావరి జలాలను వైరా రిజర్వాయర్ కు అనుసంధానం చేయటం ద్వా మత్స్య సంపద పెంపకానికి అవకాశం ఉంటుంది. వైరా రిజర్వాయర్ పైన ఆధారపడి వేలాది మంది మత్స్య కారులు జీవనం సాగిస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల్లో కృష్ణా జలాలు నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలోని పంటలకు సాగునీరు రాకపోయినా గోదావరి జలాలతో సత్తుపల్లి, వైరా, మధిర నియోజక వర్గాలకు సాగు, తాగు నీటి కష్టాలు రాజీవ్ సాగర్ లింక్ ఏన్కూర్ లింక్ కెనాల్ నిర్మాణం ద్వారా తొలగిపోనున్నాయి. రాజీవ్ సాగర్ లింక్ కెనాల్కు అంకురార్పణ చేసిన ఏడాది కాలంలోనే కాల్వ పనులు పూర్తి చేసేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు రాత్రింబవళ్ళు కష్టపడ్డారు.

# ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మానమహోత్సవము

**మొదటి పేజీ తరువాయి**

వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు శాలువాలతో డి ఈ సత్యనారాయణ వారి సతీమణి అనురాధలను సన్మానించి పూలమాలలో వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు వారు చేసిన అభివృద్ధి పనుల కొరకు వివరిస్తూ వారిని అభినందించారు. మృదు స్వభావి, వివాద రహితుడు, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో వర్క్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగ ప్రస్థానము ప్రారంభించి వివిధ హోదాలలో 41 సంవత్సరములు సేవలందించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఉద్యోగ విరమణ చేస్తున్న వేల్పుల సత్యనారాయణ నిత్యం కార్యశీలుడై, కృషీవలుడై, నిత్య సాధకుడై, ఎన్నెన్నో అనుభవాల మేళవింపుతో, ధైర్యం, ఆత్మ స్థైర్యమే బలంగా, విరామమెరుగని సారధై. విజయాలకు మూల సారథివై. వృత్తికి న్యాయం చేస్తూ. వివేకంతో మంచితనంతో ఆత్మవిశ్వాసమే మీ శ్వాసగా పయనించే ఓ విహారి. సమయానికి సంస్కారం నేర్పిన సాహసివై, ఉత్సాహానికి ఊపిరివై, స్నేహానికి స్ఫూర్తిప్రధాతవై. వృత్తికే వన్నె తెచ్చిన అందరివాడివై ఆత్మబంధువుగా నిలిచారు. జన్మించిన వెన్నవెల్లి గ్రామంలో రామాలయం అమ్మవారి దేవాలయం గుడి నిర్మాణాలకు డబ్బు వెచ్చించి గొప్ప అభివృద్ధిని చాటు కున్నారు. ఆయన ప్రాథమిక విద్యాను అభ్యసించిన మొట్ట మొదటి వెన్నవెల్లి విద్యాలయానికి చుట్టూ ప్రహారి గోడ నిర్మించడమే కాకుండా మెయిన్ రోడ్ నుండి గుడి వరకు సిమెంట్ రోడ్డు నిర్మించారు. కరోనా కష్టకాలంలో ఎంతో మంది బాదితులకు రోజు వారి ఆహార పదార్థాలు అందజేసి ఎన్నో కుటుంబాలను ఆదుకున్నారు.

# పలు సమస్యలపై కమీషన్‌కు ఫిర్యాదు

**సింగరేణి దళిత, గిరిజన ఉద్యోగుల సమస్యలపై కమీషన్ కు ఫిర్యాదు**

**ఎస్టి , ఎస్సీ కమీషన్ మెంబర్లకు కలిసిన గోళ్ళ రమేష్, బానోత్ కర్ణ**

**కొత్తగూడెం సింగరేణి, మార్చి 31, ప్రజాజ్యోతి :**




సింగరేణిలోని దళిత, గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై జాతీయ ఎస్సి, ఎస్టి కమీషన్ల మెంబర్లకు సంస్థ గిరిజన సంఘ నాయకులు గోళ్ళ రమేష్, బానోత్ కర్ణ ఫిర్యాదు చేశారు. ఢిల్లీలోని జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ మెంబర్ వడ్డెపల్లి రామచందర్, షెడ్యూల్డ్ తెగల కమీషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ లకు వారి కార్యాలయాలలో కలిసి సింగరేణిలో దళిత, గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను కమీషన్ ద%-% ష్టికి తీసుకువెళ్లారు. గత మూడు సంవత్సరాల నుంచి సింగరేణిలో రోస్టర్ రిజిస్టర్లు తనిఖీ చేయకపోవడం, జీవో నంబర్ 2 ప్రకారం ప్రమోషన్లలో రిజర్వేషన్ కు సంబంధించిన “అడిక్వసి” అనే నిబంధన వల్ల జరుగుతున్న నష్టం గురించి , అందులో వెల్లడించినట్లు సంఘబాధ్యులు తెలిపారు. దీనితో పాటు జీవో నెంబర్ 34 ప్రకారం ఉద్యోగం రావాల్సిన వారికి జరుగుతున్న అన్యాయం, అనేకమంది గిరిజన ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల గురించి చర్చించామని తెలిపారు. ప్రతి సంవత్సరం సింగరేణి ఏర్పాటు చేసిన కమిటీలు, రోస్టర్ రిజిస్టర్ ల పేరుతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాలలో ఆన్ డ్యూటీ మీద తిరిగి తమ సొంత అజెండాను అమలు పరచడం తప్ప యాజమాన్యం నిర్దేశించినట్లుగా సింగరేణిలో ఉన్న ఎస్సీ , ఎస్టీ ఖాళీల పై రిపోర్టు సమర్పించకుండా లక్షల రూపాయలను టీఏడీఏ ల రూపంలో దుర్వినియోగం చేస్తూ దళిత గిరిజన ఉద్యోగులకు తీరని ద్రోహం చేస్తున్న విషయాన్ని కమీషన్ మెంబర్లకు తెలిపామన్నారు. అదేవిధంగా సింగరేణి లో కొంతమంది అధికారులు కూడా విభజించు పాలించు అనే పద్ధతిన.. ఎస్సీ అసోసియేషన్, ఎస్టీ అసోసియేషన్ లో వారికి నచ్చిన గ్రూపును మాత్రమే ప్రోత్సహిస్తూ సింగరేణి సిఎండి కి కూడా తెలియకుండా దళిత , గిరిజన ఉద్యోగుల రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న విషయాన్ని కూడా కమీషన్ బాధ్యులకు ప్రస్తావించామన్నారు. దీనిపై స్పందించిన ఇద్దరు మెంబర్లు అతి త్వరలో ఢిల్లీలో హియరింగ్ ఏర్పాటు చేసి సింగరేణి యాజమాన్యాన్ని పిలిపించి సమస్యలు కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని సంఘ బాధ్యులు తెలిపారు.





# భద్రాచలంలో ఘనంగా రంజాన్ వేడుక

**భద్రాచలం టౌన్, మార్చి 31(ప్రజాజ్యోతి):**
భద్రాచలం పట్టణంలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఏఎంసీ కాలనీలోని ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ భారతదేశంలో హిందూ ముస్లిం క్రిస్టియన్ అందరం సోదర భావంతో ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఈద్గాలో ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు షఫీ అబ్దుల్లా, మున్ అఫ్,అజీమ్,జిందా సలీం, నవాబ్,ఆలీ భాష, అక్బర్,రబ్బన,సరఫరాజ్ రహీం తదితరులు పాల్గొన్నారు

# బెల్లయ్య నాయక్ మర్యాదపూర్వకంగా కలిసిన -దేవిలాల్ నాయక్



**పాల్వంచ, మార్చి 31,ప్రజా జ్యోతి :**
తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్,భద్రాచలం పర్యటన లో భాగంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపేందర్ నాయక్, ఈసందర్భంగా బెల్లయ్య నాయక్ కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పరిస్థితినీ వివరించడం జరిగింది అదేవిధంగా రాబోయే రోజుల్లో ఎస్టీ కార్పొరేషన్ ద్వారా పెద్ద ఎత్తున రుణాలను ఎస్టీ సమజవర్గానికి కేటాయించాలని కోరడం జరిగింది ట్రైబల్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్,మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం






**భద్రాచలం టౌన్, మార్చి 31(ప్రజాజ్యోతి):**
నియంతలాగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకునేది లేదాని,వేలం వేస్తున్న భూములలో జేసీబీలను, బుల్డోజర్లను వెనక్కి పంపాలి అని, విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణ కేంద్రంలోని సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సమైక్య (పిడిఎస్యు) ఆధ్వర్యంలో రవీందర్, రామ్ చరణ్ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.అనంతరం ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు శివ ప్రశాంత్, భూపేందర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసిందని, నియంతృత్వాన్ని, అహంకారాన్ని ప్రదర్శించిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అంతకంటే ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధాన్ని , అహంకారన్ని ప్రదర్శిస్తున్నారు. దానిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములని కార్పొరేట్ సంస్థలకు వేలం వేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నారని అన్నారు .ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గత పది రోజులుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న విద్యార్థుల పట్ల అలాగే యూనివర్సిటీ భూములు తీసుకోవద్దని డిమాండ్ చేస్తున్న సమాజం పట్ల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు అత్యంత దురుత్సాహకరమైన రీతిలో వ్యవహరించి వాఖ్యలు చేశారు అని,ఆ నాలుగు వందల ఎకరాలలో ఏమీ లేదని నిరూపించుకోవటం కోసం అక్కడున్న ఫారెస్టును తొలగించి భూములన్నింటినీ హద్దులు లేకుండా చెరిపివేయాలే పేరుతో జీవవైవిధ్యాన్ని దెబ్బతీసేందుకు, మొక్కలను తొలగించటం కోసం జేసీబీలను బుల్డోజర్లను తీసుకుని వచ్చారని,ఈ సందర్భంగా పోలీసు బలగాలను దింపి, బారీగేట్లను ఏర్పాటు చేయటంతో విద్యార్థులు తమ భూములను కాపాడుకోవటం కోసం ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేసి సుమారు 60 మందికి పైగా రాయ్‌దుర్గ్, మాధాపూర్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లకు తరలించారు. వారితో పాటు మరో 200 మందిని అరెస్టు చేసే ప్రయత్నం చేసారని, ఇది అత్యంత అవమాన కరమైన ఘటన. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ఎవరైనా వచ్చి ముఖ్యమంత్రిని కలసి సమస్యలు చెప్పుకోవచ్చని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఈ రోజు విద్యార్థులని చూడకుండా అమ్మాయిలని చూడకుండా, జుట్టు పట్టి మరి, గాయాలు చేసి, లాక్కుని పోయి, నిర్బంధాన్ని ప్రయోగిస్తూ పోలీసులు పిడిగుద్దులు గుద్దుతూ వ్యాన్లలో ఎత్తేవేస్తూ అరెస్టు చేయటాన్ని ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు భద్రాచలం డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండించారు. ఈ చర్యలు చేయటమంటేనే ప్రజాస్వామ్యం లేకుండా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నట్లు అనిపిస్తుంది అన్నారు. తక్షణమే ఈ చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. యూనివర్సిటీలో దింపిన పోలీస్ బలగాలను వెనక్కి పిలిపించి,జేసీబీ, బుల్డోజర్లను అక్కడి నుండి ఖాళీ చేయించాలని, హెచ్‌సీయూకు చెందిన భూముల వేలాన్ని అపాలని ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు కోరుకుంటున్నాను వ్యక్తం చేశారు . అలాగే ఈ రోజు భద్రాచలం పట్టణంలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ , రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం చేశారు. వేలం వేసిన భూముల సర్కులర్ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో విద్యార్థుల తరపున ముఖ్యమంత్రి ఇంటిని కూడా ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము అని తెలిపారు. ఈ ఘటనలనీ, నిర్బంధాలనీ, నియంతృత్వాన్ని ప్రజాస్వామికవాదులు, మేధావులు, విద్యార్థులు ఖండిరచాని ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు జిల్లా కమిటీ కోరుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు నాయకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

# 2వ రోజు శ్రీదేవి వసంత నవరాత్రులు

**పాల్వంచ,మార్చి 31,ప్రజా జ్యోతి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో అమ్మవారి వసంత నవరాత్రోత్సవములలో భాగంగా 2వ రోజు వైభవముగా నిర్వహించబడినవి, ఉదయం 5.00 గం ॥లకు, నాదనీరాజనం, చక్రార్చన, సూర్యనమస్కారములు, సూక్త పారాయణ,చండీసప్తసతీ పారాయ ణము, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము,లక్షబిల్వార్చన, ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం,మధ్యాహ్నం అమ్మవారికి మహానివేదన, అనంతరం 2.00 గం ॥ల నుండి మల్లెపూలతో లలితా సహస్రనామహవనము నిర్వహించబడినవి, సాయంత్రం 7.30 గం ॥లకు నీరాజన మంత్రపుష్పము, ప్రసాదముల వితరణ జరుపబడినవి, ఇట్టి



కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, ఋత్విక్కులు, సిబ్బంది,పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి..

- నియంతలాగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి నిర్భందాన్ని ప్రయోగిస్తూ అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకునేది లేదు..
- వేలం వేస్తున్న భూములలో జేసీబీలను, బుల్డోజర్లను వెనక్కి పంపాలి
- ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు డిమాండ్

**కొత్తగూడెం :**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంల హెచ్ సి యు లో విద్యార్థుల అరెస్టులను వ్యతిరేకిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసిందని, నియంతృత్వాన్ని, అహంకారాన్ని ప్రదర్శించిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అంతకంటే ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో నిర్భందాన్ని, అహంకారన్ని ప్రదర్శిస్తున్నారు. దానిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములని కర్పొరేట్ సంస్థలకు వేలం వేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గత పది రోజులుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు. ఈ ఆందోళనలు చేస్తున్న విద్యార్థుల పట్ల అలాగే యూనివర్సిటీ భూములు తీసుకోవద్దని డిమాండ్ చేస్తున్న సమాజం పట్ల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు అత్యంత దురుత్సాహకరమైన రీతిలో వ్యవహరించి వాఖ్యలు చేశారు. ఈ రోజు ఆ నాలుగు వందల ఎకరాలలో ఏమీ లేదని నిరూపించుకోవటం కోసం అక్కడున్న ఫారెస్టును తొలగించి భూములన్నింటినీ హద్దులు లేకుండా చెరిపివేయాలనే పేరుతో జీవవైవిద్యాన్ని దెబ్బతీసేందుకు, మొక్కలను తొలగించటం కోసం జేసీబీలను బుల్డోజర్లను తీసుకుని వచ్చారు. ఈ సందర్బంగా పోలీసు బలగాలను దింపి, బారీగేట్లను ఏర్పాటు చేయటంతో విద్యార్థులు తమ భూములను కాపాడుకోవటం కోసం ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేసి సుమారు 60 మందికి పైగా రాయ్‌దుర్గ్, మాధాపూర్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లకు తరలించారు. వారితో పాటు మరో 200 మందిని అరెస్టు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది అత్యంత



అవమానకరమైన ఘటన. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ఎవరైనా వచ్చి ముఖ్యమంత్రిని కలసి సమస్యలు చెప్పుకోవచ్చని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఈ రోజు విద్యార్థులని చూడకుండా అమ్మాయిలని చూడకుండా గాయాలు చేసి, లాక్కుని పోయి, నిర్బందాన్ని ప్రయోగిస్తూ పోలీసులు పిడిగుద్దులు గుద్దుతూ వ్యాన్లలో ఎత్తేవేస్తూ అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈచర్యలు చేయటమంటేనే ప్రజాస్వామ్యం లేకుండా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నట్లు అనిపిస్తుంది. తక్షణమే ఈ చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. యూనివర్సిటీలో దింపిన పోలీస్ బలగాలను వెనక్కి పిలిపించాలి. జేసీబీ, బుల్డోజర్లను అక్కడి నుండి ఖాళీ చేయించాలి. హెచ్‌సీయూకు చెందిన భూముల వేలాన్ని అపాలని డిమాండ్ చేస్తున్నాము. తక్షణమే అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతుగా విడిదల చేయాలని లేని పక్షంలో విద్యార్థుల తరపున ముఖ్యమంత్రి ఇంటిని కూడా ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. ఈ ఘటనలనీ, నిర్బంధాలనీ, నియంతృత్వాన్ని ప్రజాస్వామికవాదులు, మేధావులు, విద్యార్థులు ఖండించాలని కోరుతున్నాము... ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్థానిక ఎస్ఎఫ్ఐ నాయకులు ఉదయ్, తనుజ్, బాలకృష్ణ, వేణు, దిలీప్, వంశీ, రవి, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులు, భక్తులను ఆకట్టుకునేలా ట్రైబల్ మ్యూజియం ఉండాలి






- ఏర్పాట్లను పరిశీలించిన ఐటీడీఏ పీవో రాహుల్

**భద్రాచలం, మార్చి 31(ప్రజాజ్యోతి ):**

పర్యాటకులు, భక్తులను ఆకట్టుకునేలా భద్రాచలం ఐటీడీఏలోని ట్రైబల్ మ్యూజియం ఉండాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ట్రైబల్ మ్యూజియం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. శ్రీరామనవమి, పట్టాభిషేకం కార్యక్రమాలకు ప్రముఖులు, పర్యాటకులు సందర్శించే అవకాశం ఉన్నందున మ్యూజియంను సుందరంగా తీర్చిదిద్దేలా ఏర్పాట్లు జరగాలన్నారు. సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన కళాఖండాలు, పెయింటింగ్ చిత్రాలు, చివరిదశలో జరుగుతున్న పనులను పీవో పరిశీలించి పలు సూచనలు చేశారు. మ్యూజియం లోపల పర్యాటకులకు మంచినీటి సౌకర్యంతో పాటు ఆర్వో ప్లాంట్, రిసెప్షన్ కౌంటర్, క్రీడల కోసం బీచ్ వాలీబాల్ తదితర ఏర్పాట్లు పూర్తికావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ దేవిద్రాజ్, ఏపీవో పవర్ వేణు, డీఎస్ఈవో ప్రభాకర్రావు, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, టీవీ శ్రీనివాస్, ఏఈ రవి, జీపీఈవో శ్రీనివాస్, మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి పాల్గొన్నారు.

# భద్రాద్రి ఆణిముత్యం హీరో రోషన్ కి సత్కారం

**భద్రాచలం టౌన్, మార్చి 31(ప్రజాజ్యోతి):**



భద్రాచలం వాస్తవ్యులు రషీద్ తనయుడు చలనచిత్ర రంగంలో వడివడిగా అడుగులేస్తూ అనేక చిత్రాల్లో నటించి , తాజాగా హీరో నాని నిర్మించిన కోర్టు సినిమా ద్వారా హీరోగా అరంగ్రేటం,చేసి అతి చిన్న బడ్జెట్ చిత్రాన్ని హిట్ అందించి అందరి మన్ననలను అభినందనలు అందుకుంటున్న భద్రాచలం కు చెందిన యువ హీరో రోషన్ ను టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ హైదరాబాద్ లోని తన ఆఫీసుకి ఆహ్వానించి చిరు సత్కారం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భద్రాచలం వాసులు ఇటువంటి సక్సెస్ సాధించటం గర్వకారణం, అభినందించదగ్గ విషయంగా పరిగణిస్తూ అందుకు ప్రోత్సాహంగా కేక్ కట్ చేసి చిరు సత్కారం చేసి హీరో రోషన్ ని, తండ్రి రషీద్ ని బుడగం శ్రీనివాస్ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

**భద్రాచలం ప్రముఖుల ప్రోత్సాహం**

రోషన్ ఎదుగుదలకి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు భద్రాచలం ప్రముఖుల అండదండలు మెండుగా ఉన్నాయని, ఇందుకు కారణం భద్రాచలం పట్టణ ప్రముఖ కాంట్రాక్టర్ హలీంఖాన్ వద్ద రోషన్ తండ్రి రషీద్ ఒక సాధారణ అకౌంటెంట్ గా పని చేస్తూ తన కుమారుడి టాలెంట్ ని అతి చిన్న వయసులోనే గుర్తించి,భద్రాచలం టౌన్ లోని డ్యాన్స్ మాస్టర్ వద్ద 4 సంవత్సరాల వయస్సు నుండే డాన్స్ లో మెలుకవలు నేర్పించి,రోషన్ ని ఉన్నత స్థాయి లో చూడాలనే ఆశయం తో రషీద్ ఎంతో కష్టపడ్డారని, అందుకోసం అనేక రకాలుగా హలీం ఖాన్ దోహదపడ్డాడు అని స్థానికులు తెలిపారు.

# ప్రార్థనలు.. పలకరింపులు

- భద్రాద్రి భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**భద్రాచలం ,మార్చి 31(ప్రజాజ్యోతి):4**

నియమ నిష్టలతో నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ ను సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభించిన రంజాన్ ఉపవాస దీక్ష లను ఆదివారం సాయంత్రం నెలవంక కనిపించడంతో ముగించారు. భద్రాచలం లో రంజాన్ పండుగ కోసం సిద్ధం చేసిన మసీదుల వద్దకు సోమవారం ఉదయమే నూతన వస్త్రాలు ధరించి వెళ్లిన ముస్లింలు భక్తిభావంతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ఖురాన్ పఠనం చేసి సారాంశాన్ని వివరించగా.. ముస్లింలు శ్రద్ధగా విన్నారు. తర్వాత ముస్లింలు నిరుపేదలకు దాన ధర్మాలు చేశారు. అనంతరం పలువురు రాజకీయ ప్రముఖులు మసీదుల వద్దకు చేరుకొని ఆలింగనం చేసుకొని ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు షఫీ, అబ్దుల్లా, మునాఫ్, అజీమ్, జిందా, సలీం, నవాబ్, అలీబాషా, అక్బర్, రబ్బాన్, సర్ఫరాజ్, రహీం, ముస్లీంలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





## విగ్రహ ప్రతిష్టకు హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు

**టేకులపల్లి, మార్చి 31, ప్రజాజ్యోతి:**

మండలంలోని రామకిష్టాపురం గ్రామం నందు బొడ్రాయి,ముత్యాలమ్మ తల్లి, శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ – ఉమా దంపతులు హాజరై ప్రత్యేక పూజా నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్,మాజీ ఎంపీటీసీ శంకర్, భూక్యా సర్దార్, బానోత్ రవి,సుభాష్ చంద్ర బోస్,రామ, గోరియా, రమేష్, బిక్కు రాజు,అరుణ్, సందీప్, హతిరాం, సుధీప్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రమజాన్

**ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**ఈద్ మిలాఫ్ లో పాల్గొన్న జారే ఆదినారాయణ.**





**ములకలపల్లి, మార్చి 31, ప్రజాజ్యోతి:**

మండల ప్రజా పరిషత్ మాజీ కో అప్షన్ సభ్యులు, ఎఐటియుసి మండల కార్యదర్శి షేక్ జబ్బార్ స్వగృహంలో సోమవారం జరిగిన ఈద్ మిలాఫ్ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బత్తుల అంజిబాబు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమజాన్ పండుగ శాంతి, ప్రేమ, మతసమరస్యానికి ప్రతీక అని, అన్నారు. ఈద్ మిలాఫ్ తో ప్రజలలో సహోదర భావాన్ని పెంపోందిస్తుందని, అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనుషులంతా సహోదర భావంతో ఉండాలన్నారు. ఈ సందర్భంగా జబ్బార్ కుటుంబ సభ్యులకు, ముస్లిం సహోదరులకు రమజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, మాజీ సర్పంచులు కారం సుదీర్, సున్నం సుధాకర్, సురభి రాజేష్, కొప్పుల రాంబాబు, మడకం చిరుమప్ప షఫీ, పిడియాల బుజ్జిబాబు, కౌలురి ప్రసాద్, పాలకుర్తి, సీపీఐ మండల సహాయ కార్యదర్శి నరాటి రమేష్, అనుమాల సాయి, పిఏసీఎస్ సీఈఓ కుంచారపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# నియంతలా రేవంత్రెడ్డి వ్యవహార శైలి..

- నిర్బంధాలు ప్రయోగిస్తూ అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకోబోం
- వేలం వేస్తున్న భూముల్లో జేసీబీ, బుల్డోజర్లు వెనక్కు పంపాలి
- సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఎస్ఎఫ్ఐ, పీడీఎస్ఈయూ నిరసన

**భద్రాచలం టౌన్, మార్చి 31(ప్రజాజ్యోతి):**

విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణంలో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్ఈరీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దిష్టిబొమ్మను సోమవారం దగ్ధం చేశారు. రవీందర్, రాంచరణ్ అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ, పీడీఎస్యూ రాష్ట్ర నాయకులు శివప్రశాంత్, భూపేందర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నాడని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను కార్పొరేట్ సంస్థలకు వేలం వేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నారని, దీనిని వ్యతిరేకిస్తూ గత పదిరోజులుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారని, విద్యార్థుల పట్ల, సమాజం పట్ల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, మంత్రి శ్రీధరాబాబులు అత్యంత జుగుప్సా కర రీతిలో వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. నేడు 400 ఎకరాల్లో ఏమీలేదని నిరూపించుకోవడం కోసం అక్కడున్న ఫారెస్టును తొలగించి భూములన్నింటినీ హద్దులు లేకుండా చెరిపివేయాలనే పేరుతో జీవవైవిధ్యం



దెబ్బతీసేందుకు, మొక్కలు తొలగించడం కోసం జేసీబీ, బుల్డోజర్లు తీసుకువచ్చారని ఈ క్రమంలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు 60 మందిని పోలీసుస్టేషన్లకు తరలించి 200 మందిని అరెస్టు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నిర్బంధాలను ఉపయోగించి బెదిరింపులకు పాల్పడితే విద్యార్థి సంఘాలు చూస్తూ ఊరుకోవని, భూముల వేలం సర్క్యులర్ను వెనక్కు తీసుకోకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ చర్యలను ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్యూ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## పాస్టర్ పగడాల ప్రవీణ్ కుటుంబానికి న్యాయం జరగాలి

**టేకులపల్లి, మార్చి 31,ప్రజాజ్యోతి :**

ఇటీవల జరిగిన యాక్సిడెంట్ లో పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి చెందిన ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జరిగింది. పాస్టర్ కుటుంబానికి న్యాయం జరగేలా చూడాలి అని కోరారు. టేకులపల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ కమిటీ ప్రెసిడెంట్ పాస్టర్ బి జాన్ రాజ్, జనరల్ సెక్రెటరీ పాస్టర్ టీ .బోయాజ్ డిమాండ్ చేశారు. టేకులపల్లి 31వ తేదీ సోమవారం బి కాలనీ తండాలో పెంతే కోస్తు ప్రార్ధన మందిరం పాస్టర్ రాజు రామ్ చందర్ చర్చిలో టేకులపల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ కమిటీ సమావేశం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్ర తెలంగాణలోని క్రైస్తవులు ఐక్యత వర్ధిల్లాల అన్నారు. హైదరాబాద్ నుండి బైక్ పై రాజమండ్రి వైపు వెళుతున్న పాస్టర్ ప్రవీణ్ కుమార్ మరణం బాధాకరమని పాస్టర్ మరణం పై పలు అనుమానాలు ఉన్నాయన్నారు. ప్రవీణ్ కుటుంబానికి ఆయన లేని లోటు పూడ్చలేనిదని ప్రగడ సానుభూతి తెలుపుతూ ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేకూరే వరకు న్యాయపోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కమిటీ పాస్టర్స్ రాజు రామ్ చందర్ ,కోశాధికారి హానోకు,కార్యవర్గ సభ్యులు దేవరాజ్,సభ్యులు పేతురు. స్టీవెన్, ప్రభుదాస్, రాజ్ కుమార్, దేవదాస్, ఆనంద్,సిస్టర్స్ తారాబాయి ,సోనీమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో భూమి పూజ కార్యక్రమం.

**అన్నపురెడ్డిపల్లి మార్చి 31 (ప్రజాజ్యోతి)**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రామాలయ సేవ బృందం తరఫున ఏర్పాటు చేశారు. భూమి పూజలో గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సీతారామ స్వామి వారికి విశేషంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ, ప్రసాదాలను ఏర్పాటు చేశారు.



# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

హైదరాబాదులో ఏప్రిల్ 8న జరుగు ధర్నాను జయప్రదం చేయాలి ▫ టేకులపల్లిలో న్యూడెమోక్రసీ పోస్టర్ ఆవిష్కరణ

టేకులపల్లి, మార్చి 31,ప్రజాజ్యోతి:

చత్తీస్‌ఘడ్‌లో ఆదివాసులపై ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని,నక్సలైట్లపై బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ గ్రూప్లో భాగంగా ఏప్రిల్ 8న హైదరాబాద్ ధర్నా చౌక్ ఇందిరా పార్క్ దగ్గర జరుగు ప్రజాధర్నా ను జయప్రదం చేయాలని కోరుతూ టేకులపల్లి లో సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి హర్షు లు ప్రసంగిస్తూ జెల్ జంగిల్ జమీన్ హమారా హాయ్ అంటూ అడవిని అడవిలోని సహజ సంపదను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరోచిత పోరాటంపై క్రూర మరణకాండము నిర్వహించాలని అన్ని వర్గాల ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నామని వారన్నారు. ఆదివాసీల జీవిస్తున్న అటవీ ప్రాంతాల్లో చట్టాల విరుద్ధంగా తాము ప్రమాణం చేసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ పాలన కొనసాగిస్తున్నారు. ఆదివాసీల సంపద అయిన అడవి పై కార్పొరేట్ శక్తుల కన్ను పడి ఆదివాసీల కాళ్ళ కింద ఉన్న 83 రకాల ఖనిజ సంపద ను దోచుకోవడం కోసం వారికి



అడ్డుస్తున్న ఆదివాసీలను ఆదివాసుల కోసం పోరాడే వారిని ప్రశ్నించే వారిని క్రూర నిర్బంధంతో ఎన్కౌంటర్లు చేస్తూ హతమారుస్తున్నారని వారన్నారు. ఆదివాసీల హక్కు అయినా ఐదవ షెడ్యూల్లో వారి పర్మిషన్ లేకుండా హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని హతమారుస్తున్నాయని వారి సంపదను దోచుకుంటున్నాయని ఆదాని అంబానీ కంపెనీలకు పర్మిషన్ ఇవ్వడం కోసం పదివేల సైన్యంతో గ్రామాలపై ఆదివాసీలపై దాడులు చేస్తూ హతమారుస్తున్నారని వీటిని వ్యతిరేకిస్తూ ప్రజలు ప్రజాస్వామికవాదులు పోరాడాలని వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల. భానుచందర్, భూక్య. నర్సింగ్, ఎట్టి. నరసింహారావు, గుగుతోతు. రామచందర్, భీక్యా, పడిత్య, మంచా, రవి, మనోజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారె

ఈదుల్ ఫిత్ర్ వేడుకలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ములకలపల్లి, మార్చి 31, ప్రజాజ్యోతి:

మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు. ముందుగా పవిత్ర రంజాన్ సందర్భంగా జగన్నాధపురం ములకలపల్లి గ్రామాలలో ఈద్గా లలో జరిగిన రమజాన్ పర్వదినం సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ముస్లిం సహోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాతజిన్నెలగూడెం రాజుపేటకాలనీ వైయస్సార్ కాలనీ తదితరచోట్ల 6 కోట్ల రూపాయలతో నిర్మించే చెక్ డ్యాములు సీసీ రోడ్లకు శంకుస్థాపనలు భూమి పూజలలో పాల్గొన్నారు. సూరంపాలెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న రామాలయాన్ని పరిశీలించి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని గ్రామస్తులకు తెలియజేశారు. అలాగే ములకలపల్లి మండల కేంద్రంలో ముక్కెర శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడిశెట్టి సూరయ్య, కొత్త జిన్నెలగూడెం గ్రామంలో పద్దం రవి, అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు తెలుసుకొని మెరుగైన చికిత్స నిమిత్తం ఏదైనా సహాయం కావాలంటే తనకు తెలియజేయాలని సూచించారు. సూరంపాలెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మోరంపూడి రమేష్ గారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాచన్నగూడెం పంచాయితీ మోటుగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుర్సం ప్రసాద్ గారి వివాహం ఇటీవల జరగగా ఈరోజు నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ సురేష్ కుమార్ , డిఇఇ మోతీలాల్, ఆర్ ఐ సత్యవతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ , సీనియర్ నాయకులు బత్తుల అంజి, కారం సుధీర్ కుమార్, నాయకులు సురభి రాజేష్, కొప్పుల రాంబాబు, పిడియాల బుజ్జిబాబు, గాది తిరుపతిరెడ్డి, పాలకుర్తి రవి, కొలరి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 'ఈద్ 'వేడుకలు

▫ ప్రేమను పంచండి..స్వార్థం వీడండి ▫ ఈదుల్ ఫిత్ర్ వేడుకల్లో ఉస్మాన్ ఖాన్ ▫ రమజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



ములకలపల్లి, మార్చి 31, ప్రజాజ్యోతి:

మండలంలోని ములకలపల్లి, జగన్నాధపురం, పూసుగూడెం గ్రామాలలో ముస్లిం సహోదరులు ఈద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జగన్నాధపురం, ములకలపల్లి ఈద్గా లలో సామూహిక నమాజ్ లు ఆచరించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, జిల్లా నాయకులు బత్తుల అంజి, మాజీ సర్పంచ్ కారం, సుదీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ముస్లిం లతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా ఏఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ రమజాన్ మాసంలో ముస్లిం లు ఎంతో నిష్ఠతో ఉపవాసాలు ఉండి ,ఆకలి దప్పులు, ఉండి, ప్రేమ, శాంతి, ఎదుటి వారిపట్ల దయాగుణం అలవరచుకుంటారని, అన్ని మతాలు ఒక్కటేనని, ప్రజలంతా సహోదర భావంతో మెలగలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ ల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సహోదరులకు రమజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జగన్నాధపురం ఈద్గా లో జరిగిన ఈద్ వేడుకలలో ప్రముఖ రచయిత, జమాతే ఇస్లామిహింద్ జాతీయ సభ్యులు ఎండి ఉస్మాన్ ఖాన్ మాట్లాడుతూ సమాజంలో మానవులమధ్య ప్రేమ, సమానత్వం, సోదరభావం, ఐక్యత, సామరస్యం, పరస్పర అవగాహన పెంపొందాలని ఆయన అన్నారు. మానవులు పరస్పరం ఒకర్నొకరు అర్థం చేసుకోవాలని, మనసులోని కల్మషాన్ని కడిగేసి, గుండెలనిండా ప్రేమను నింపుకోవాలని సూచించారు. ఎవరికి కష్టమొచ్చినా అందరూ బాధపడాలని, మన సంతోషంలో అందరినీ భాగస్వాములు చేయాలన్నారు. రమజాన్ మాసంలో అలవరచుకున్న ప్రేమ, సహనం, త్యాగం, పరోపకారం లాంటి సుగుణాలను మిగతా పదకొండునెలల్లో కూడా ఆచరించాలన్నారు. మానవుడి భౌతిక అవసరాలకోసం సృష్టిలో అనేక ఏర్పాట్లు చేసినదైవం, వారి పారలౌకిక సాఫల్యానికి ఖురాన్ ద్వారా మార్గదర్శనం చేశాడని, రమజాన్ మాసంలో నెలరోజులపాటు ఉపవాస దీక్షలతో కూడిన శిక్షణ ఇచ్చాడని చెప్పారు. రమజాన్ లో అలవరచుకున్న క్రమశిక్షణను మిగతా జీవితంలో ఆచరించాలని తనసందేశంలో సూచించారు. ఉపవాసాలవల్ల పేదవారి ఆకలిబాధలు తెలుస్తాయన్నారు. సమాజంలోని పేదసాదల పట్ల బాధ్యతతో మసలుకోవాలన్నారు. పరుల కష్టసుఖాల్లో పాలుపంచుకొని మేమున్నామన్న భరోసా కల్పించాలన్నారు. ప్రతిఒక్కరూ ధర్మాన్ని ఆచరించడానికి ప్రయత్నిస్తే చెడులు, దుర్మార్గాలు గణనీయంగా తగ్గిపోతాయన్నారు. ప్రేమ, సామరస్యానికి అయిన రమజాన్ స్ఫూర్తి నిరంతరం కొనసాగాలన్నారు.